## మల్లన్న కల్యాణోత్సవ ఏర్పాట్ల పరిశీలన


మల్లన్నకల్యాణ ఏర్పాట్ల పై ఈవో బాలాజీతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

చేర్యాల, డిసెంబర్ 26 : ఈ నెల 29న నిర్వహించే కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లన్న కల్యాణం నిర్వహించే తోటబావి ప్రదేశంలో కొనసాగుతున్న పనులను పరిశీలించడంతో పాటు ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవం, బ్రహ్మోత్సవాల సందర్భంగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయవర్గాలు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఇటీవల కలెక్టర్ పర్యటించిన సమయంలో ఆలయ అధికారులతో పాటు ప్రభుత్వశాఖల అధికారులకు ఆదేశించిన పనుల్లో పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భక్తులు భారీగా తరలిరానున్న నేపథ్యంలో ప్రభుత్వశాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పెండింగ్‌లో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆలయవర్గాలు కల్యాణోత్సవాన్ని దిగ్విజయంగా చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయనతో ఆలయ ఈవో బాలాజీ, సీఐ శ్రీను, ఎస్సై రాజు, ఆలయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## కేవల్ కిషన్‌కు నివాళి


సిద్దిపేట: కేవల్ కిషన్‌కు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సిద్దిపేట డిసెంబర్ 26 : పీడిత ప్రజల విముక్తి కోసం తుదిశ్వాస విడిచే వరకు అలుపెరగని పోరాటం సాగించిన ప్రజల మనిషి కేవల్ కిషన్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాళ్లబండి శశిధర్ అన్నారు. గురువారం సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో అమరజీవి కేవల్ కిషన్ గారి 64వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, నాయకులు తాడిశెట్టి ఆంజనేయులు, బత్తుల అభిషేక్ భాను, కళావతి, జనార్దన్, రిషి తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో..**

గజ్వేల్, డిసెంబర్ 26: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కేవల్ కిషన్ స్ఫూర్తితో జిల్లాలో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎల్లయ్య అన్నారు. గురువారం కేవల్‌కిషన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేతలు స్వామి, రంగారెడ్డి, వెంకటచారి, ఐలయ్య, రాణి, రాజు, ప్రవీణ్, రాజు ఉన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 26 : సీఎంఆర్‌ఎఫ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆపదలో దవాఖానల్లో చికిత్స పొందిన వారు ఈ పథకం ద్వారా లబ్ధిపొందవచ్చని ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్‌లో జాలిగామ గ్రామానికి చెందిన తాళ్ల లావణ్యకు రూ.60 వేలు, మంగలి అరుణకు రూ.60 వేలు, ర్యాగట్లపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్‌కు రూ.60వేలు, వేములఘాట్ గ్రామానికి చెందిన కవితకు రూ.60 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, జగదేవ్‌పూర్ మండలాధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్‌రెడ్డి, శివారెడ్డి, రమేశ్‌గౌడ్, అజ్గర్ ఉన్నారు.

## వైద్య శిబిరాలు విజయవంతం


చేర్యాల: శిబిరంలో పాల్గొన్న వైద్యులు


కోహెడ : చికిత్స నిర్వహిస్తున్న వైద్యులు

చేర్యాల, డిసెంబర్ 26 : మండలంలోని ఆకునూరు గ్రామంలో గురువారం మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వైద్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్సల కోసం మరో 31 మందిని దవాఖానలకు పంపించారు. వైద్యులు ప్రీతూ, ఆశిష్, భార్గవ్, గణేశ్, రుద్రదత్త బైరవబట్ల, దుర్గేంద్‌మిశ్రా, మార్కెటిం గ్ ఇన్‌చార్జి వెంకటాద్రి, రాజుగౌడ్, సంజ య్, కల్యాణి, పం చాయతీ కార్యదర్శి సందీ ప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

**కోహెడలో..**

కోహెడ, డిసెంబర్ 26 : ఉచిత వైద్య సేవలు అందించడం హర్షనీయమని సురభి వైద్య సంస్థవారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు అన్నారు. గురువారం మండల కేం ద్రంలో దవాఖాన తరపున నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వారు మాట్లాడారు. శిబిరంలో 680 మంది వైద్య చికిత్సలు చేయించుకున్నారని, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు , మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, పీఆర్‌వో పరుశరాములు వైద్యులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా యొక్క క్లయింట్ శ్రీ వంగ సంతోష్‌రెడ్డి, తండ్రి: రాంరెడ్డి, నివాసం: మర్రిముత్యాల గ్రామం, మండలం: చేర్యాల, జిల్లా: సిద్దిపేట గారి విక్రయ దస్తావేజు నెం. 6627/2023, SRO చేర్యాల ద్వారా సంక్రమించిన ఆస్తి చేర్యాల మున్సిపల్ పరిధిలో సర్వే నెం. 1324 & 1325 ప్లాట్ నెం. 104, విస్తీర్ణం 200 చ.గజాలు, దీని యొక్క హద్దులు: ఉత్తరం: శనిగరం తిరుపతి ప్లాట్ నెం. 103, దక్షిణం: ప్లాట్ నెం. 105, తూర్పు: ఇంటర్నల్ ప్రపోజ్డ్ రోడ్, పడమర: బీరప్ప గుడి దిశ గల దాని యొక్క ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజులు 5672/2023 SRO చేర్యాల, 4075/2023 SRO చేర్యాల, 4043/2023 SRO చేర్యాల, 774/2022 SRO చేర్యాల, 9278/2019 SRO చేర్యాల, 730/2018 SRO చేర్యాల, 98/1998 SRO చేర్యాల గలవి పోయినవి. నా యొక్క క్లయింట్ నేషనల్ బ్యాంక్ నుండి హౌసింగ్ లోన్ తీసుకుంటున్నాడు. కావున, ఇట్టి ఆస్తి విషయంలోగాని, దస్తావేజు విషయంలోగాని ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు, క్లెయిమ్‌లు ఉన్నచో, తగు ఆధారాలతో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు నా కార్యాలయంలో వ్రాతపూర్వకంగా సంప్రదించగలరు. లేనిచో, తదుపరి ఎలాంటి ఆక్షేపణలు చెల్లనేరవు.

సం/- యెల్లు గోవర్ధన్‌రెడ్డి,
అడ్వకేట్ & నోటరీ
H.No. 18-13-20/2, NGO's కాలనీ,
సిద్దిపేట, జి|| సిద్దిపేట, **Cell: 9440381170.**

**PUBLIC NOTICE**

NOTICE is hereby given that I am investigating the title of **Sri Chitukula Satyanarayana Reddy** S/o Pratap Reddy, and **Sri Chitukula Vishnu Vardhan Reddy** S/o Pratap Reddy having their place of residence at GIRMAPUR, Girmapur Village, Mandal: Wargal, District: Medak Now: Siddipet, Telangana 502334, to the lands mentioned hereinbelow and situated at GIRMAPUR, Girmapur Village, Mandal: Wargal, District: Medak Now: Siddipet, Telangana 502334, and **Bounded by:** North: Land of Kistaiah, South: Land of Vendors, East: Land of Yadaiah & Chitaiah, West: Wide Road, Name of the owners **Sri Chitukula Satyanarayana Reddy** S/o Pratap Reddy, and **Sri Chitukula Vishnu Vardhan Reddy** S/o Pratap Reddy Survey no. 55/1 ad-measuring 1 Acre 24 Guntas (Vishnu Vardhan Reddy) and in Survey no. 55/6 ad-measuring 0.39 Guntas (**Satyanarayana Reddy**) Thus total land admeasuring 2 Acre 23 Guntas.

Any person or persons claiming any right, title and interest in or having any objection to or claim in respect of any of the lands mentioned hereinabove, or any part thereof, as and by way of sale, exchange, transfer, lease, sub lease, mortgage, gift, tenancy, license, trust, inheritance, bequest, possession, charge, lien, easement or otherwise howsoever is hereby requested to make the same known in writing to the undersigned at the address mentioned herein below within a period of 21 days from the date of publication hereof with documentary proof/evidence thereof, failing which any such purported claim/objection, charge, interest or demand shall be deemed to have been waived and/or abandoned to all intents and purposes.
Dated this 05 day of December 2024

**Sd/- VIJAY KUMAR,** Advocate
Office no.14, Block -V, Prajaya Apartment, Kompally
HYDERABAD, Mobile: 8520922171& 9440235231
email: thevjsinghal@gmail.com

# కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి


సిద్దిపేట : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, డిసెంబర్ 26 : తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడం కేవలం కాంగ్రెస్ సర్కారు కక్షపూరిత రాజకీయమేనని గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును ఎమ్మెల్యే పల్లా తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజా సమస్యల పరిష్కారానికి దళిత గిరిజనలకు అండగా ఉంటున్నందుకు ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను సర్కారు అక్రమ కేసులతో వేధిస్తున్నట్లు తెలిపారు. ఎ ర్రోళ్ల శ్రీనివాస్‌పై పెట్టిన కేసులు ఎత్తివేయడంతో పాటు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**ప్రశ్నిస్తే కేసులు.. అరెస్టులా..**

సిద్దిపేట, డిసెంబర్ 26 : ఉద్యమ నాయకుడు, ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఖండించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్వీ సిద్దిపేట రూరల్ మండలాధ్యక్షుడు బండి శ్రీకాంత్, సిద్దిపేట పట్టణ సమన్వయకర్త ఇరుగంటి రమేశ్, సోషల్ మీడియా కన్వీనర్ కర్రోళ్ల సతీశ్, రంగు చింటు గౌడ్, సుండు పరుశరాములు పాల్గొన్నారు.

**కొండపాకలో..**

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 26 : తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోశించి సమైక్యాంధ్రుల పాలనలో ఎన్నో కేసులను ఎదుర్కొన్నాడు. అలుపెరుగని పోరాటం చేసిన పేద, బడుగు, బలహీన వర్గాల నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని కొండపాక బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. గురువారం కొండపాక మండలంలోని దుద్దెడలో ఆయన మాట్లాడారు. అక్రమ కేసులు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. యువజన విభాగం అధ్యక్షుడు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కెమ్మెసారం శ్యామ్, నాయకుడు ఎండీ. ముగ్దుమ్ తదితరులు పాల్గొన్నారు.

**అక్రమ అరెస్టు అప్రజాస్వామికం**

గజ్వేల్, డిసెంబర్ 26 : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషనర్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును అప్రజాస్వామికమన్నారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారుతుందని ఏఎంసీ మాజీ చైర్మన్ మా దాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిండెంట్ దేవీ రవీందర్ విమర్శించారు. ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కోసం బీఆర్‌ఎస్ తరపున ప్రశ్నిస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నరన్నారు. నాయకులు చెరుకు చంద్రమోహన్‌రెడ్డి, కుమార్, రమేశ్ గౌడ్, సంతోశ్ రెడ్డి, ఉమార్, శివ కుమార్, మోహన్‌రెడ్డి ఉన్నారు.

**అరెస్టులకు భయపడం**

చిన్నకోడూరు, డిసెంబర్ 26 : అక్రమంగా బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేసి భయపెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండలాధ్యక్షుడు రాముని శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు హామీల అమలు కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తే జీర్ణించుకోలేక కేసులు పెడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, బీఆర్‌ఎస్ నాయకుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఉమేశ్ చంద్ర, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కొండం రవీందర్‌రెడ్డి, మహేశ్, లింగం తదితరులు ఉన్నారు.


గజ్వేల్ : గాంధీ దవాఖానలో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న గజ్వేల్ నాయకులు

కొండపాక(కుకునూరుపల్లి) : మాట్లాడుతున్న నేత కుమార్ యాదవ్


## పాండురంగ ఆశ్రమ క్యాలెండర్ ఆవిష్కరణ


చేర్యాలలో పాండురంగ ఆశ్రమ క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న సభ్యులు

చేర్యాల/మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 26 : చేర్యాల, మద్దూరు, గాగిళ్లాపూర్, ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల 'నగర సంకీర్తన సమాజం' ఆధ్వర్యంలో గురువారం భావానంద పురం పాండురంగ ఆశ్రమ క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. చేర్యాల శృంగేరీనగర్‌లోని సద్గురు సదనం, మద్దూరు రామాలయం, గాగిళ్లాపూర్ కాళీమాత ఆశ్రమం, బైరాన్‌పల్లి అభయాంజనేయస్వామి ఆలయాల్లో నగర సంకీర్తన కార్యక్రమాలను నిర్వహించారు. పాండురంగ ఆశ్రమం సంకల్పించిన 'శత కోటి హరేరామ-హరేకృష్ణ నామ జపయజ్ఞంలో భాగంగా ప్రతి ఏకాదశిని పురస్కరించుకొని గ్రామాల్లో నగర సంకీర్తన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు నగర సంకీర్తన సమాజం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు తిగుళ్ల రామ్మూర్తి శర్మ, పార్నంది ఆంజనేయశర్మ, తాటికొండ ఆగాచారి, పానుగంటి తిరుపతయ్య, తాటికొండ అజయ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.


గాగిళ్లాపూర్‌లో పాండురంగ ఆశ్రమ క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న సభ్యులు

## సబ్ స్టేషన్ పనులు వెంటనే ప్రారంభించాలి


ఏఈ మధుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కొమురవెల్లి, డిసెంబర్ 26 : మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఐనాపూర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల నాయకుడు తేలు ఇస్తారి అన్నారు. గురువారం ఐనాపూర్ సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కొమురవెల్లి ఏఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఈ మధుకు వినతి ప్రతం అందజేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏడాది గడిచినా ఇప్పటి వరకు సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. సీపీఎం గ్రామ కార్యదర్శు లు సున్నం యాదగిరి, కానుగుల రాజు, రసులాబాద్ కార్యదర్శి కర్రోల్ల ఎల్లయ్య, ఎండీ. గోరెమియా, పాశం చంద్రయ్య, పబ్బోజు నవీన్, చీకోటి చంద్రయ్య, మొగుళ్ల అంజయ్య, తేలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 26 : సిద్దిపేటలో జనవరి 4,5 తేదీల్లో జరిగే తెలంగాణ యూఈఈయూ-సీఐటీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేట పవర్ హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేతలు చంద్రారెడ్డి, కాటం మధు, నాగేం దర్, కరుణాకర్,కనకరాజ్, భాస్కర్, సుధాకర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

### మంత్రి పొన్నం ప్రభాకర్


సిద్ధేశ్వరస్వామి దేవాలయంలో హోమం చేస్తున్న మంత్రి పొన్నం

హుస్నాబాద్, డిసెంబర్ 26 : హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని పలు వార్డుల్లో మార్నింగ్ వాక్ చేశారు. ఆయా వార్డుల్లో ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**సిద్ధేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు**

హుస్నాబాద్ పట్టణంలోని సిద్ధేశ్వర గుట్టపై గల శ్రీ సిద్ధేశ్వరస్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలోనూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకట్‌తో పాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి చేయూత


వధువుకు పుస్తెమట్టెలు అందజేస్తున్న బీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 26 : నిరుపేద వధువు వివాహానికి సిద్దిపేట అలయన్స్ క్లబ్ చేయూతను అందించింది. ఖాజీపూర్ గ్రామానికి చెందిన అంజలి వివాహ నిమిత్తం అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మరాములు, జిల్లా గవర్నర్ బాలచంద్రం సమక్షంలో వధువుకు స్థానిక వైశ్య భవన్‌లో గురువారం పుస్తెమట్టెలు, స్టీల్ సామాగ్రి, చీర, రూ. 8.5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో సూర్యనారాయణ,రాజు, శోభరాణి, ప్రసన్న, మాధవి, ఉమా, రాజేంద్రప్రసాద్, అంజయ్య,వైకుంఠం, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**

కొమురవెల్లి, డిసెంబర్ 26 : మండలంలోని గురువన్నపేటలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓరుగంటి పద్మ-కనకయ్య దంపతుల కుమార్తె కల్యాణి వివాహం గురువన్నపేటలో జరిగింది. ఈ వివాహానికి బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి హాజరై వధువు కల్యాణికి పుస్తెమట్టెలు అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు బుడిగె గురువయ్యగౌడ్, మకిలి కనకయ్య, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ బుడిగె రమేశ్ గౌడ్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఎండీ. అర్షద్‌అలీ, బుడిగె రమేశ్ గౌడ్, యూత్ అధ్యక్షుడు ఉప్పరి సతీశ్, మకిలి నవీన్, మద్యబోయిన సాయి, కీసరి పవన్, దర్శణం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**ధూళిమిట్టలో..**

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 26 : ధూళిమిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన గుండెల్లి సత్తమ్మ-కనకయ్య దంపతుల కూతురు కల్యాణి వివాహం గురువారం జరిగింది. గ్రామ మాజీ ఎంపీటీసీ చెట్కూరి కల్యాణీ కమలాకర్ యాదవ్ హాజరై, వధువుకు పుస్తెమట్టెలను అందజేశారు. మాజీ సర్పంచ్ బూర గంగాధర్, నాయకులు నర్మె ట కనకయ్య, వెంకటేశ్ యాదవ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కుంటలో పడి బాలుడి మృతి


తేజకుమార్ (ఫైల్)

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 26 : పతంగి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు వివరాల ప్రకారం.. పట్టణంలోని లెక్చరర్స్ కాలనీకి చెందిన అల్లేపు తేజ కుమార్ (11) ఈ నెల 23న సాయంత్రం తోటి స్నేహితులతో ఆడుకుంటానని ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమయ్యాడు. తేజకుమార్ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తేజ్ కుమార్ ఆచూకీ కోసం ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి గాలించారు. ఈ క్రమంలో బాలుడి కోసం మచ్చవాణి కుంటలో గాలింపు చర్యలు చేపట్టగా, కుంటలో తేజకుమార్ మృతదేహం లభించిందని తెలిపారు. పతంగి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెంది ఉంటాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

### చేనేత ఐక్య వేదిక మండలాధ్యక్షుడిగా బడుగు సాయిలు

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 26 : తెలంగాణ చేనేత ఐక్యవేదిక ధూళిమిట్ట మండల అధ్యక్షుడిగా బడుగు సాయిలును నియమించినట్లు గురువారం చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేనేత రంగ సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేయనున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన చేనేత ఐక్యవేదిక సంఘం పెద్దలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

## పాషాకు డాక్టరేట్


ఢిల్లీలో డాక్టరేట్ అందుకుంటున్న పాషా

చేర్యాల, డిసెంబర్ 26 : పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కరాటే మాస్టర్ సెన్సాయి ఎంఎస్ పాషా డాక్టరేట్ అందుకున్నారు. ఇటీవల ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ ఇమేర్జింగ్ అచీవర్స్ అవార్డు, కౌన్సిల్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ అందుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే ఎంతో మంది విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇవ్వడంతో పాటు 150మందికి పైగా ఉచిత కరాటే శిక్షణ శిబిరాలు నిర్వహించినందుకు పాషాకు డాక్టరేట్ లభించింది.

## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 26 : రోడ్డు ప్రమాదంలో ఓవివాహిత మృతి చెందింది. కుకునూరుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం మంగళపల్లికి చెం దిన వెల్మ సంతోశ్ రెడ్డి భార్య సింధూజ (30) టవేరాలో బుధవారం రంగారెడ్డి జిల్లా అస్మాన్‌పల్లిలో పిరమిడ్ ధ్యాన కేంద్రానికి వెళ్లింది. తిరిగి రాత్రి స్వగ్రామానికి వస్తున్న కమంలో కొండపాక శివారులో రాజీవ్‌రహదారిపై గుర్తుతెలియని వాహనం ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో ప్రయాణిస్తున్న టవేరాను ఢీకొట్టడంతో సింధూజ మృతి చెందింది. మరో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. గురువారం మృతురాలి భర్త సంతోశ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆటోబోల్తాపడి ఒకరి మృతి

వర్గల్, డిసెంబర్ 26 : ఆటోబోల్తాపడి ఓ వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతిచెందాడు. గౌరారం ఏఎస్సై రుక్కమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. ములు గు మండల కేంద్రానికి దోరణాల శ్రీకాంత్ బుధవారం బయ్యారం గ్రామానికి తన బంధువుల ఇంటికి దశదినకర్మ కోసం వెళ్లి తిరిగి ఇంటికి ఆటోలో ఒక్కడే వస్తుండగా, రాత్రి గౌరారం మూల మలుపు వద్ద తాను నడుపుతున్న ఆటో అతివేగం కారణంగా అదుపుతప్పి బోల్తాపడింది. బలమైన గాయాలు కావడంతో ఆర్‌వీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతిచెందాడు. మృతు డి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## ఫోన్లను అప్పగించిన సీఐ

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 26 : పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ఆధునిక టెక్నాలజీ సాయంతో స్వాధీనం చేసుకొని వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు తిరిగి బాధితులకు గురువారం అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణానికి చెందిన శివ కుమార్,రవి కుమార్,ఇర్షాద్, అహ్మద్ డేవిడ్ నెల రోజుల కింద సెల్ ఫోన్లను పోగొట్టున్నారు. ఈ మేరకు బాధితులు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశామన్నారు. నూతన టెక్నాలజీని వినియోగించి ఫోన్లను స్వాధీనం చేసుకున్నమని తెలిపారు.


చేర్యాలలో జెండావిష్కరణ చేస్తున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్


గజ్వేల్ : సీపీఐ జెండావిష్కరణ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి శివలింగు కృష్ణ


కొమురవెల్లి : సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్

## సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

**సీపీఐ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం సిద్దిపేట జిల్లాలో పార్టీ పతాకాలను ఆవిష్కరించి, నేతలు సంబురాలు చేసుకున్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుయోధుల పాత్ర ఎంతో కీలకమైందని ఈ సందర్భంగా కొనియాడారు.**

**-సిద్దిపేట జిల్లా నెట్ వర్క్, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 26**


జగదేవపూర్ : తీగుల్‌లో సీపీఐ జెండావిష్కరణలో నాయకులు

## మత్తు పదార్థాల బారిన పడకుండా చూడాలి


మిరుదొడ్డి దుకాణాల్లో తనిఖీ చేస్తున్న పోలీసులు

మిరుదొడ్డి, డిసెంబర్ 26 : చిన్నారులు మత్తు పదార్థాల బారిన పడకుండా చూడాలని మిరుదొడ్డి హెడ్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ సూచించారు. గురువారం మిరుదొడ్డి టౌన్‌లో మత్తు పదార్థాలపై నార్కోడాగ్స్‌తో కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాలను ఎవరైనా దుకాణాల్లో విక్రయిస్తే వెంటనే డయల్ 100, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908, మిరుదొడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.